ఆత్మకూరు హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనం వండే ప్రదేశంలో నిలిచిన వాననీరు

మధ్యాహ్నం వంట.. సభ్యులకు తంట



- ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో నిలిచిన వాననీరు
- వంటకు వసతుల్లేక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘ సభ్యులు
- ఉడికీఉడకని భోజనంతో విద్యార్థుల ఇక్కట్లు

20

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

వరంగల్ రూరల్

మంగళవారం 22, ఆగస్టు 2017

- కుళాయిల ద్వారా బురదనీరు
- పని చేయని ఫిల్టర్ బెడ్లు
- తాగునీటిని డైరెక్టు పంపింగ్ చేస్తున్న నగర పంచాయతీ సిబ్బంది...
- రోగాల బారిన నర్సంపేట పట్టణ ప్రజలు
- క్లోరినేషన్ కు నోచుకోని వాటర్‌ట్యాంక్‌లు
- డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటి సరఫరాతో కష్టాలు దూరం



సర్వాపురం వాటర్‌ట్యాంక్ కింద మురుగునీరు



నర్సంపేటలోని ఫిల్టర్ బెడ్‌కు వెళ్లే మూలమ లుపులో బురదనీటితో నిండిన గేట్‌వాల్వ్‌లు



ద్వారకపేటలోని గుడిసెవాసుల కాలనీవద్ద బురదలో కులాయివద్ద నీరు పడుతున్న స్థానికులు

తాగితే.. రోగాలే!



తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది. స్వచ్ఛమైన మంచి నీరు అందడం గగనమైంది. నర్సంపేట నియోజకవర్గంలోని వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయకపోవడం.. డైరెక్టు కులాయిల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నర్సంపేట పట్టణానికి ఫిల్టర్‌బెడ్‌ల నుంచి అందించే మంచినీరు శుభ్రం కాకపోవడంతో స్థానికులు అవస్థపడుతున్నారు. ఫిల్టర్ బెడ్లలోని ఇసుక మార్చకపోవడంతో సమస్య తీవ్రమైంది. దీంతో డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు నుంచి నీటిని సరఫరా చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అలాగే గ్రామాల్లోని ఆయా ట్యాంకుల నుంచి వచ్చే బురదనీటిని తాగి రోగాలను తెచ్చుకుంటున్నారు. అధికారులు, సిబ్బంది చొరవ తీసుకొని మంచినీటి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

- నర్సంపేట

2



మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య ఇకలేరు

- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలు
- పలువురు నేతల సంతాపం
- నేడు పరకాలలో దహన సంస్కారాలు

8

గుడుంబా నివారణకు ప్రత్యేక చర్యలు...

- జిల్లాలో 99శాతం ఇప్పటికే నిర్మూలించాం
- తయారీని మానేసిన కుటుంబాలకు ఉపాధి
- జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ కరంచంద్

3



'ప్రజావాణి'పై స్పందించాలి

- ఫిర్యాదులను అధికారులు పెండింగ్‌లో ఉంచొద్దు
- గ్రీవెన్స్‌కు నిర్ణీత సమయానికి హాజరుకావాలి...
- జాయింట్ కలెక్టర్ ఎం. హరిత
- బాధితుల నుంచి 110 దరఖాస్తులు




బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న హరిత

20

- నల్లాల ద్వారా బురదనీరు
- పని చేయని ఫిల్టర్ బెడ్లు
- రోగాల బారిన నర్సంపేట పట్టణ ప్రజలు

తాగితే.. రోగాలే..!



సర్వాపురంలో రంగులు వెలిసిపోయి అధ్వాన్నంగా మారిన వాటర్ ట్యాంక్

■ నర్సంపేట

కలుషిత తాగునీటితో నర్సంపేట నియోజవర్గం ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఈ నీరు తాగిన వారు రోగాలబారిన పడుతున్నారు. జ్వరం, కాళ్ల, కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. దగ్గుపడిశం, డెంగీ తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. తాగునీరు సరఫరా చేసే ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ ద్రావణం ఫినాయిల్, సున్నం, బైటిక్స్ వినియోగించకపోవడంతోనే ఈ సమస్యలు తలెత్తుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బురద నీటితో అవస్థలు..

నర్సంపేట పట్టణ జనాభా సుమారు 40వేలు ఉంటుంది. ఈ జనాభాకు కులాయిల ద్వారా అందించే నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. ఈ క్రమంలోనే నర్సంపేట ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి ద్వారకపేట సమీపంలో 30ఏళ్ల క్రితం రూ.40లక్షలతో రెండు ఫిల్టర్ బెడ్‌లను నిర్మించారు. నీరు సరఫరా క్రమంలో ఆయా ఈ ఫిల్టర్‌బెడ్‌లలో ఇసుక మార్చకపోవడంతో నీరు శుభ్రం కావడం లేదు. అలాగే కొన్ని నెలలుగా ఫిల్టర్ బెడ్‌లు పనిచేయకపోవడంతో.. డైరెక్టుగా కులాయిల ద్వారా బురదతోపాటు, కలుషితనీరు సరఫరా అవుతోంది. అయితే పాకాల సరస్సు కింది మాటు వీరారం కాల్వద్వారా ద్వారకపేట సమీపం వద్ద నీటిని నిల్వ చేస్తున్నారు. ఈ నీటిని డైరెక్ట్ పంపింగ్ ద్వారా వాటర్‌ట్యాంకులను నింపి.. 20 వార్డులకు రోజు నగర పంచాయతీ పాలకులు సరఫరా చేస్తున్నారు. ఈ నీటితో స్నానం చేస్తే ఒల్లంతా దురద వస్తుం డటంతో ప్రజలు వణుకుతున్నారు. అలాగే కొన్నిచోట్ల పారిశుధ్య నిర్మూలనకు కేటాయించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

క్లోరినేషన్‌కు నోచుకోని ట్యాంక్‌లు...

గ్రామాల్లో ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించే బాధ్యత గ్రామపంచాయతీలది. సిబ్బందికి అవగాహన లేకపోవడంతో వాటర్ ట్యాంక్‌లు, సిస్టర్న్‌లను సక్రమంగా క్లోరినేషన్ చేయడం లేదు. దీనికితోడు బ్లీచింగ్ పౌడర్‌ను వినియోగించడం లేదు. ట్యాంక్‌లు అపరిశుభ్రత కారణంగా తాగునీరు కలుషితమై ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. అవసరమున్న మేరకు బ్లీచింగ్ పౌడర్‌ను బకెట్‌లో వేసుకొని నీళ్లతో కలిపి.. తాడుకట్టి వాటర్ ట్యాంక్‌లు, మంచి నీటి బావుల్లోకి తాడుతో కట్టినబకెట్‌ను దింపి కిందకు మీదకు అనాలి. అప్పుడు ద్రావణం వాయువు రూపంలో ఉన్న క్లోరిన్ నీటిలో కలుస్తుంది. ఇలా క్లోరినేషన్ చేసిన నీటిని గంట తర్వాత వినియోగించాలి. ఏ గ్రామంలో నీటి వనరుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను వినియోగించిన దాఖలాలు లేవు. పైపులైన్ల లీకేజీలు, ట్యాంక్‌లు, బావుల్లో క్లోరినేషన్ చేయకోవడం వల్ల నీరు కలుషితమవుతోంది.

డీఫ్లోరైడ్ ప్రాజెక్టు నుంచి నీరు సరఫరా చేస్తే..

నర్సంపేట శివారులోని రెండు ఫిల్టర్‌బెడ్‌లు పనిచేయకపోవడంతో జనానికి నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. నర్సంపేట, ఖానాపురం మండలాల సరిహద్దులోని అయోధ్యనగర్‌లో ఉన్న డీఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటిని కులాయిల ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటే.. ప్రజల సమస్య తీరనుంది. ఇందుకు నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కమిషనర్ మల్లికార్జునస్వామి, కౌన్సిలర్లు పూనుకుంటే సమస్య పరిష్కారం కానుంది. రూ.5లక్షలు వెచ్చించి పట్టణంలోని బాలుర హైస్కూల్ ఆవరణలోని వాటర్‌ట్యాంక్, అంబేద్కర్ సెంటర్‌లో మోడల్ స్కూల్ ఆవరణలోని వాటర్‌ట్యాంకుల నుంచి మెయిన్ పైపులైను వరకు పైపులు ఏర్పాటు చేసి.. డీఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటిని కులాయిల ద్వారా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని నర్సంపేట ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పట్టణ ప్రజల తాగునీటి సమస్యను అధికార పార్టీ నేత, సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి. నగర పంచాయతీ టీఆర్‌ఎస్ ఆధీనంలో ఉన్నా నీటిసమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయన్న కారణం తో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంచేస్తే మినరల్‌వాటర్ కొనుగోలు చేయలేక.. మురికినీటిని తాగుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

నియోజకవర్గంలో 224వాటర్‌ట్యాంక్‌లు

జిల్లాలోని 15మండలాల పరిధిలో సుమారు 600కుపైగా వాటర్ ట్యాంకులు ఉండగా.. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 224ఓవర్ హెడ్‌వాటర్ ట్యాంక్‌లు ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ ట్యాంక్‌లు కొన్ని శిథిలావస్థకు చేరుకోగా.. మరికొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. నర్సంపేటలో 37, ఖానాపురంలో 37, నల్లబెల్లిలో 47, దుగ్గొండిలో 49, చెన్నారావుపేటలో 35, నెక్కొండలో 19వాటర్‌ట్యాంక్‌లు ఉన్నాయి. అధికారులు, సర్పంచ్‌లు స్పందించి వాటర్ ట్యాంక్‌ల్లో క్లోరినేషన్ పనులు చేపట్టి, వ్యాధుల బారిన పడకుండా నగర పాలక సిబ్బంది చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అరవింద టాకిస్ సమీపంలో మినీవాటర్ ట్యాంక్ చుట్టూ మురికి నీటి దృశ్యం

డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటిని అందించాలి..

హన్మకొండ శ్రీధర్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు



ఖానాపురం మండలం అశోక్‌నగరం వద్ద గత రెండు దశాబ్దాల క్రితం రూ.38కోట్లతో నిర్మించిన డీఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటిని నర్సంపేట పట్టణ ప్రజలకు కుళాయిల ద్వారా సరఫరా చేసే చర్యలు తీసుకోవాలి. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి డీఫ్లోరైడ్ ప్రాజెక్టు నీటిని నర్సంపేటలోని 20వార్డుల ప్రజలకు కుళాయిల ద్వారా సరఫరా చేయాలి. దీంతో ప్రజల కష్టాలు తీరుతాయి. ఇందుకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించాలి.

బురుద నీటిని తాగలేక పోతున్నాం..

సెలవోజు కవిత, గుడిసెవాసి నర్సంపేట



నర్సంపేటలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మురిగునీటిని తాగలేకపోతున్నాం. ఏటా వర్షకాలంలో కుళాయిల ద్వారా కలుషితమైన నీరు సరఫరా అవుతోంది. ఎన్నోమార్లు కుళాయిల ద్వారా రక్షిత నీటిని సరఫరా చేయాలని నగర పంచాయతీ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. బురద రంగునీటిని గత్యంతరంలేక తాగి, రోగాల బారిన పడుతున్నాం. వెంటనే అధికారులు మంచినీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని

నిర్వహించాలి: బీజేపీ

పరకాల: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించి ప్రభుత్వం అధికారికంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మయూరి గార్డెన్‌లో పల్లెబోయిన సురేష్‌రెడ్డి అధ్యక్షతన మండలాల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 2న అమరవీరులను స్మరించడంలో భాగంగా అమరధామంలో బహిరంగసభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ పాల్గొంటారని పేర్కొన్నారు. రజాకారులను ఎదిరించి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి వీరమరణం పొందిన అమరవీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి పెసర విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతీ గ్రామంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కట్ట సుధాకర్, రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, గుజ్జుల సత్యనారాయణరావు, ముత్యాల శ్రీనివాస్, ఆర్‌పి. జయంత్‌లాల్, మేఘనాథ్, కానుగుల గోపినాథ్, గండ్ర జయపాల్‌రెడ్డి, కాచం గురుప్రసాద్, మహేందర్, వైకుంఠం, బుచ్చిరెడ్డి, కక్కు రాజు, సంగీత పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

సమస్యల పరిష్కారం కోసమే సిటిజన్ ఫోరం



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వనాథ్

సంగెం: గ్రామాల్లోని సమస్యల పరిష్కారం కోసం సిటిజన్ ఫోరం కమిటీగా ఏర్పడి పాటుపడాలని సిటిజన్ ఫోరం జిల్లా ప్రతినిధి విశ్వనాథ్ చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను సామాజిక స్పృహతో చేపట్టి పరిష్కార మార్గాలను అన్వేశించుకునే విధంగా సిటిజన్ ఫోరం సభ్యులు పాటుపడాలని చెప్పారు. మండల స్థాయిలో ఉన్న కమిటీ గ్రామాలకు తరలి వెళ్లి కమిటీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన కోరారు. సంగెం ఎంపీపీ బొమ్మాల కట్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వపరంగా చేపట్టే సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలోని పేదలకు అందే విధంగా సిటిజన్ ఫోరం సభ్యులు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో అనిత, ఐకేపీ ఏపీఎం కిషన్, కమిటీ సభ్యులు దిలీప్‌రావు, నరహరి, సాంబయ్య, జున్న రాజు, శ్రీనివాస్,రాజశేఖర్, సంతోష్, తీగల రవి, బాను, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫోరం జిల్లా ప్రతినిధి విశ్వనాథ్

ఘనంగా అన్నపూజ

శాయంపేట: మండల కేంద్రంలోని శ్రీ భర్త మార్కండేయ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మార్త రాజ్‌కుమార్ ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అభిషేకాలు నిర్వహించి మధ్యాహ్నం అన్నపూజ కార్య క్రమాన్నినిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పూజారి చిందం కర్ణాకర్ పాల్గొన్నారు.



శివలింగానికి హారతి ఇస్తున్న పూజారి రాజ్‌కుమార్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


మృతి చెందిన రాజు

రాయపర్తి : అప్పుల బాధ భరించలేక మనస్తాపం చెందిన రైతు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కొత్తూరులో సోమవారం జరిగింది. రాయపర్తి ఎస్సై సజ్జనపు శ్రీధర్ కథనం ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన రైతు చెవ్వ రాజు (35)కు ఉన్న మూడెకరాల వ్యవసాయ భూమితో పాటు మరో ఆరెకరాల భూమి కౌలుగా తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. కొన్ని సంవత్సరాల నుంచి వేసిన పంటలు సరిగా పండక పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అప్పులు తీర్చే మార్గం కానరాక ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహ్యాత చేసుకున్నాడని తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె, తల్లి ఉన్నారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, బాధిత కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పరామర్శించి, ఆర్థికసాయం అందించారు.

చికిత్సపొందుతూ ఇద్దరి మృతి


ఇప్ప మధు(ఫైల్)

వర్ధన్నపేట : కుటుంబ తగాదాలు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఇల్లంద గ్రామానికి చెందిన ఇప్ప మధు చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఇప్ప మధు (26) 16న ఇంట్లో కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్సనిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. మధు గ్రామ పంచాయతీలో వాటర్‌మెన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడికి భార్య సృజన, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెన్నారావుపేటలో వివాహిత...


అడుప రమ(ఫైల్)

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన అడుప రమా(25) అనే వివాహిత చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. రమకు నాలుగు రోజుల క్రితం జ్వరం వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి భర్త రమేష్, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. చిన్నారుల రోదిస్తున్న తీరు పలువురిని కలిచి వేసింది.

రైల్లో తరలిస్తున్న బెల్లం, పటిక పట్టివేత


పట్టుకున్న బెల్లం, పటిక

నెక్కొండ: నెక్కొండ రైల్వే స్టేషన్‌లో బెల్లం, పటిక పట్టుకున్నట్లు ఎస్సై మిథున్ సోమవారం తెలిపారు. గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెడుతున్న గొల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా బెల్లాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసు సిబ్బంది రైల్ బోగీలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 100 కిలోల బెల్లం, 50 కిలోల పటికి పట్టుకున్నామన్నారు. చెన్నారావుపేట మండలం దేవునితండాకు చెందిన నిందితుడు వాగ్యానాయక్‌పై కేసు నమోదు చేశామన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్



వర్ధన్నపేట : బ్రాందీషాపులో సొత్తు దొంగిలించిన వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఆదినారాయణ తెలిపారు. వివరాల్లోకి వెళితే వర్ధన్నపేట మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద గల మల్లన్న వైన్స్‌లో 9న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కిటికి చువ్వలు తొలగించి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ విషయంపై విచారణ జరిపిన సీఐ హన్మకొండ గోపాలపురానికి చెందిన పిట్ట విక్రమ్‌ను వేలిముద్రల ఆధారంగా దోషిగా తేల్చి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్సైలు ఉపేందర్, సందీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు


గూడెప్పాడ్ సెంటర్‌లో తనిఖీ చేస్తున్న సీఐ

ఆత్మకూరు: మద్యం మత్తులో అతి వేగం, అజాగ్రత్తగా వాహనాలను నడుపుతూ నిత్యం రోడ్డు ప్రమాదాలు పెరిగి పోవడంతో వాటిని అడ్డుకట్ట వేసేందుకు డ్రంకెన్ డ్రైవ్‌ను పోలీసులు నిర్వహిస్తూ వారిపై కేసులు, ఫెనాల్టీలు వేస్తున్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని పోలీసు స్టేషన్ పరిధిలో నీరుకుళ్ల, గూడెప్పాడ్, దామెర మండలం ఒగ్లాపూర్, ఊరుగొండ సెంటర్‌లలో సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎస్సైలు విఠల్, రవీందర్, రాజ్యలక్ష్మి, వెంకటప్పయ్యలు నాలుగు సెంటర్‌లలో ఏకకాలంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడంతో మందుబాబులు భారీ సంఖ్యలో పోలీసులకు చిక్కారు. వారి పై కేసులు నమోదు చేసి ఫెనాల్టీ వేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

- 149 క్వింటాళ్లు స్వాధీనం
- కేసులు నమోదు చేసిన సివిల్ సప్లయీస్ అధికారులు


చెన్నారావుపేటలో పట్టుకున్న రేషన్ బియ్యాన్ని డీలర్‌కు అప్పగిస్తున్న సివిల్ సప్లయీస్ అధికారులు

చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లి శివారు జీడిగడ్డతండా సమీపంలో పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు సోమవారం సివిల్ సప్లయీస్ అధికారి నర్సంపేట డీటీ విక్రమ్‌కుమార్‌కు అందజేశారు. ఇటీవల గ్రామ శివారు ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై జగదీష్ 102 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విధితమే. కాగా, పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయీస్ అధికారులు మండలంలోని తిమ్మారాయిన్‌పహాడ్ గ్రామ డీలర్ జనితకు అప్పగించారు, సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యాన్ని అమ్మి చాలన్ తీయాలని అధికారులు ఆదేశించారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా లారీలో తరలిస్తున్న వరంగల్ దేశాయిపేటకు చెందిన ఎనగందుల సతీష్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్ రషీద్, పోలీస్ సిబ్బంది వీరస్వామి, వీరన్న పాల్గొన్నారు.

ధర్మారం, పోతరాజుపల్లిలో 47 క్వింటాళ్లు...

గీసుగొండ: గ్రేటర్‌వరంగల్ 3వ డివిజన్ ధర్మారం. పోతరాజుపల్లిలో అక్రమంగా నిల్వచేసిన 47 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు సివిల్‌సప్లయీస్ డీటీ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మోతె వినయ్ నుంచి రూ.34 వేల విలువ చేసే 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, అదేవిధంగా ధర్మారంలో మాదారపు వేణుమాధవ్ నుంచి రూ. 27 వేల విలువ చేసే 27 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేశామన్నారు. నిందితులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు డీటీ తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ మల్లయ్య, ఆర్ఐ ఆసీఫ్, వీఆర్వో స్వరూప పాల్గొన్నారు.

నేడు రాగన్నగూడానికి కలెక్టర్ రాక

రాయపర్తి : నేడు(మంగళవారం) మండలంలోని రాగన్నగూడెం గ్రామానికి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వస్తున్నట్లు రాయపర్తి ఎంపీడీవో మోజెస్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగిన సందర్భంగా ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడానికి కలెక్టర్ పరిశీలించనున్నట్లు తెలిపారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్

నర్సంపేట టౌన్ : సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయ ఏవో శంకర్‌లింగంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచిపోతున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వచ్చే సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు ఈ విషయమై ఎన్నో ఉపన్యాసాలిచ్చిన టీఆర్ఎస్ నాయకులు ఇపుడు మరిచారని విమర్శించారు. కార్యక్రమంలో కందకట్ల టాకా రాజు, సూత్రపు సరిత, తన్నీరి సాంబయ్యచారి, గగన్, వినయ్, నరేష్, కుమార్ పాల్గొన్నారు.

గుడుంబా నివారణకు చర్యలు

జిల్లాలో 99 శాతం నివారణ
తయారీ మానివేసిన 123 కుటుంబాలకు ఉపాధి
జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ కరంచంద్

సంగెం: జిల్లాలోని మూడు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 99శాతం అక్రమ గుడుంబా తయారీని నివారించామని జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ కరంచంద్ తెలిపారు. హన్మకొండలోని ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల ఎక్సైజ్ పరిధిలో 123 మందిలో 122 మందికి ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. నర్సంపేట పరిధిలో ఓ మైనారిటీకి చెందిన కుటుంబానికి త్వరలోనే ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. నర్సంపేట పరిధిలో 55మందిలో 54 మంది, పరకాల పరిధిలో 37 మందికి, వర్ధన్నపేట పరిధిలో 31 మందికి ఆటోలు , గొర్రెలు, గేదెలు (బర్రెలు) కొనుగోలు చేసి వారి జీవనోపాధికి కృషి చేశామన్నారు.

జిల్లాలో ఇప్పటికే 93శాతం అధికారులు నివారణ చర్యలు తీసుకోగా.. ప్రస్తుతం అది 99 శాతానికి చేరుకుందని వివరించారు. ఉపాధి పొందిన కుటుంబాలు ఇక ముందు గుడుంబా తయారీ చేసినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నిర్ణయించినట్లు ఇందులో ప్రభుత్వం అందించిన ఉపాధికి సంబంధించిన రుణాన్ని తిరిగి వసూలు చేయడంతోపాటు ఆరు నెలల జైలు శిక్షను విధించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ అధికారి అకున్‌సభర్వాల్ ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే వరంగల్ రూరల్ జిల్లాలో పెద్ద ఎత్తున గుడుంబా స్థావరాలపై దాడులు చేయడంతోపాటు సంబంధికులను అరెస్టులు, బైండోవర్స్‌ను చేయడంతో గుడుంబా తయారీని నివారించగలిగామని దీనితోపాటు గ్రామాలకు తరలి వెళ్లి గుడుంబా తయారీ దార్లకు పలుమార్లు కౌన్సెలింగ్‌లు ఇవ్వడంతో తయారీని అడ్డుకున్నామని ఆయన వివరించారు. ఆయా మండలాల పరిధిలో స్థానిక పోలీసుల సహకారంతో పాటు యువజన సంఘాల సహకారం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ కేటగిరిలో 44, ఎస్టీ కేటగిరిలో 36, బీసీ కేటగిరిలో 42 మందికి ఉపాధి అవకాశాలను అందించామని కరంచంద్ వివరించారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో గ్రామాల్లో నిరంతరం ఎక్సైజ్ సిబ్బంది పర్యటనలు చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు పూర్తి స్థాయిలో గుడుంబా నివారణ చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

వివాహితను వేధించిన ఒకరి అరెస్టు

చెన్నారావుపేట: మండలంలోని తిమ్మారాయిన్‌పహాడ్ గ్రామానికి చెందిన వివాహితను వేధింపుల కేసులో సోమవారం ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. గ్రామానికి చెందిన వివాహిత మమతను అదే గ్రామానికి చెందిన దౌపటి కర్ణాకర్ కొద్ది రోజులుగా వేధింపులు గురి చేస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడు కర్ణాకర్‌ను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కొండాపురంలో నిర్వాసితులకు పునరావాసం

నల్లబెల్లి : మండలంలోని కొండాపురంలో వరద బీభత్సంతో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో నిర్వాసితులకు మూడు పూటల భోజనం ఏర్పాటు చేశారు. సర్పంచ్ వాసం బాయమ్మ, కన్నయ్య, ఉపసర్పంచ్ బొమ్మిడి మన్మోహన్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇదిలాఉంటే భోజనాలకు అవసరమైన ఆహార పదార్థాలను, సరుకులను అందించాలని నిర్వాసితులు కోరుతున్నారు. అలాగే గృహాలు కోల్పోయిన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు తక్షణమే మంజూరు చేసి, నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదల ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలి

నగర పంచాయతీ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెవాసుల దీక్ష



నగర పంచాయతీ ఎదుట దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న రంగయ్య

నర్సంపేట : పట్టణంలోని ద్వారకపేట రోడ్‌లో పదేళ్ల క్రితం ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసెవాసుల ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నగర పంచాయతీ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెవాసులు దీక్ష చేపట్టారు. దీక్షను ప్రారంభించిన అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రంగయ్య మాట్లాడుతూ పదేళ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న కాలనీవాసుల సమస్యలను ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పేదల ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించడంతో పాటు కాలనీలో మురికికాల్వలు, రోడ్లను నిర్మించి కాలనీవాసుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య సమ్మయ్య, కుమారస్వామి, సంజీవ, రాగసుధ, వెంకన్న, శ్రీధర్, శోభ, కవిత, నిర్మల, రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం

బస్సు సౌకర్యం లేక నెక్కొండ - గూడూరు మధ్య గ్రామాల ప్రజల ఇక్కట్లు


నెక్కొండ నుంచి గూడూరుకు ఆటోలో వెళ్తున్న ప్రయాణీకులు

నెక్కొండ : పక్కా రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పిస్తామంటూ ప్రచారం చేస్తున్న ఆర్టీసీ అధికారులు నెక్కొండ-గూడూరు మండల కేంద్రాల మధ్య తారు రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు సౌకర్యం కల్పించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు ప్రమాదపుటంచున ప్రయాణం చేయక తప్పడంలేదని వాపోతున్నారు. ఈ రెండు మండలాల మధ్య దాదాపు పది గ్రామాలు, ఇరవైకి పైగా గిరిజన తండాలు ఉండటంతో బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నా అధికారులు స్పందించడంలేదంటున్నారు. కేవలం నలుగురు ప్రయాణించే ఆటోలో ఇరవై మంది ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. వరంగల్, మహబూబాబాద్ జిల్లా కేంద్రాలకు నిత్యం కూలీ పనులకు వెళ్తున్న కూలీలు రైళ్లలో సాయంత్రం నెక్కొండ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. గూడూరు మార్గంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో రైళ్లు దిగిన వెంటనే పరుగులు పెడుతూ ఆటోల్లో వెళుతున్నారు. ప్రయాణికుల అవసరాలను గమనించిన ఆటో డ్రైవర్లు ఎక్కువ మందిని ఆటోల్లో ఎక్కిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఈ మార్గంలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

ప్రతీ రైతు భూమి రికార్డు చేయడానికి ఇంటింటి సర్వే

తహసీల్దార్ సత్యనారాయణరావు

దుగ్గొండి : ప్రతీ రైతు భూమిని గుర్తించి రికార్డు చేయడానికి గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందని తహసీల్దార్ సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కేశవపురంలో సోమవారం ఇంటింటి సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వైనాల మురళీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ భూమి వివరాలు సేకరించడం, రికార్డులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ రైతు సహకరించాలన్నారు. అనంతరం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గ్రామంలోని ఇంటికి వెళ్లి భూమి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయికృష్ణ, వీఆర్‌వోలు తురుపతి, కొంరయ్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.


కేశవపురంలో సర్వే చేస్తున్న అధికారులు

ఏబీవీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

నర్సంపేట టౌన్ : పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో సోమవారం ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘం జిల్లా కన్వీనర్ అంబాల కిరణ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు. విద్యార్థులు ఏబీవీపీ సభ్యత్వం స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మల్లిఖార్జున్, రవీందర్, దినేష్, దేవేందర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి కరపత్రాల ఆవిష్కరణ

నల్లబెల్లి : నర్సంపేటలో 23న నిర్వహించే సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని గౌడసంఘం మండల అధ్యక్షుడు ఉడ్గుల ప్రవీణ్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌గౌడ్, సర్పంచ్ చేరాలుగౌడ్, చక్రపాణి, సదయ్య, మల్లయ్య, శ్రీను, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'వీవోఏల సభను విజయవంతం చేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న యువరాజ్

నర్సంపేట టౌన్ : నర్సంపేటలోని వాసవి కల్యాణ మండపంలో 23న జరిగే వీవోఏల జిల్లా స్థాయి అభినందన సభను విజయవంతం చేయాలని టీఆర్ఎస్‌కేవీ జిల్లా ఇన్‌చార్జి గోనె యువరాజ్ పిలుపునిచ్చారు. నర్సంపేటలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లకు నెలకు రూ.5వేల వేతనం పెంచుతూ జీవోను ప్రభుత్వం విడుదల చేయడం అభినందనీయమన్నారు. 23న జరిగే సభకు సివిల్ సప్లయీ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, వీవోఏల సంఘం రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లా భారతి, పాలడుగుల రమేష్, శ్రీదేవి, కరుణ, శ్రీను పాల్గొన్నారు.

వీఆర్ఏ కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం

నల్లబెల్లి : మండలంలోని మామిండ్లవీరయ్యపల్లెలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వీఆర్ఏ మంద రాజు కుటుంబసభ్యులకు సోమవారం నల్లబెల్లి ఆదర్శ రైతు సహకార సంఘం వారు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు రాజు సంఘంలో సభ్యునిగా కొనసాగుతూ మృతి చెందడంతో సంఘం ప్రతినిధులు తక్షణ అవసరాల కోసం నగదును మృతుని భార్య స్వరూప, తల్లి శశిరేఖకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ ఎరుకల రవీందర్, సీఈవో శ్రీను, వసంత తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో వైద్యశిబిరం

దుగ్గొండి : మండలంలోని పొనకల్‌లో సోమవారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో 180 మందికి వైద్యపరీక్షలు చేసి గ్రామానికి చెందిన బుగ్గ యుగేందర్ రూ.15 వేల విలువ చేసే మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద, అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న, కారోబార్, డాక్టర్ హరీష్‌కుమార్, బాలవికాస ప్రతినిధులు రాజ్‌కుమార్, లింగమూర్తి పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి'

నర్సంపేట : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతగిరి రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ఏవో శంకర్‌లింగంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, చంద్రయ్య, సాయిబాబా, మహబూబ్‌పాష, శంకర్, గోపి, తిరుపతి, సతీష్, వేణు, స్వామి, మోహన్ పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ఈట్యాబ్స్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన పెంచుకోవాలి'



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట : ఈ ట్యాబ్స్ అనే సాఫ్ట్‌వేర్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్నెపల్లిలోని బిట్స్ కళాశాలలో ఈట్యాబ్స్ సాఫ్ట్‌వేర్‌పై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సంధీప్, రశ్మీ, ప్రిన్సిపాల్ హరిహరన్, ఏవో సురేష్, మేనేజర్ యాదగిరి, స్వామి, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రారంభమైన కంప్యూటింగ్ వర్క్‌షాప్

బిట్స్ కళాశాలలో 'ఐవోటీ, లైనెక్స్ అడ్మినిస్ట్రేషన్ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్' అనే అంశంపై మూడు రోజుల పాటు జరగనున్న సదస్సును సోమవారం బిట్స్ చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమాఖ్య మహాసభ

పర్వతగిరి : మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మదర్‌థెరిసా మండల సమాఖ్య 11వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం అశోక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వార్షికోత్సవ మహాసభ సమావేశానికి డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మండలంలోని ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులను సన్మానించనున్నట్లు ఆయన వెల్లడించారు.

నగర పంచాయతీలో 'గ్యాంగ్‌వార్'

● నర్సంపేటలో వినూత్న రీతిలో పారిశుధ్య పనులు ● రోజుకు 3వార్డుల్లో చెత్తాచెదారం తొలగింపు

● మురికి కాల్వలు, గుంతల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిన పారిశుధ్య కార్మికులు



1వ వార్డులో చెత్తచెదారాన్ని తొలగిస్తున్న నగర పంచాయతీ సిబ్బంది



కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్‌ను సిబ్బందిచే చల్లిస్తున్న కౌన్సిలర్లు

నర్సంపేట : నర్సంపేట నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్ పలువురు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సోమవారం వినూత్న రీతిలో నగర పంచాయతీ సిబ్బందిచే గ్యాంగ్‌వార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 1 నుంచి 3 వార్డుల్లో సుమారు 8మంది పారిశుధ్య కార్మికులచే ఆ వార్డుల్లోని వీదుల్లో మురుగు కాల్వల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సైడ్ కాల్వల్లో పేరుకుపోయిన దుర్గంధాన్ని తొలగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద మొత్తంలో పారిశుధ్య సిబ్బందిచే పారిశుధ్య పనులను చేపట్టారు. వార్డుల్లో తొలగించిన పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని ఎప్పటి కప్పుడు ట్రాక్టర్ల ద్వారా డంపు యార్డుకు తరలించారు. రోజు మూడు వార్డుల వంతున 7 రోజుల పాటు 20వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్ తెలిపారు. ప్రస్తుత వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉండడంతో రోజుకు మూడు వార్డుల వంతున సైడ్ కాల్వలను పరిశుభ్రం చేయించడం, కాల్వలు, రోడ్కు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు సైడ్‌కాల్వల్లో, బురదగుంటల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు వాసం కరుణ సాంబయ్య, బండి ప్రవీణ్, గుంటి కిషన్, మండల శ్రీనివాస్, నగర పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని జేసీకి వినతి

వర్ధన్నపేట : గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం గ్రామ పంచాయతీల్లో తాత్కాలిక వేతనంపై పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని అర్హులైన వారిని రెగ్యులరైజ్ చేయాలని కలెక్టరేట్‌లో జేసీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన జీపీ సిబ్బందికి కనీస వేతనం, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.15వేలు, ఇతర సిబ్బందికి రూ.10500లు ప్రభుత్వ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.

భూమి రికార్డులను సరిచూసుకోవాలి : తహసీల్దార్

వర్ధన్నపేట : ప్రతీ రైతు భూమి రికార్డులను సరిచూసుకోవాలని తహసీల్దార్ కనకయ్య కోరారు. సోమవారం మండలంలోని రామవరంలో రైతుల పహాణీ నకళ్లను పరిశీలించి రికార్డుల ప్రకారం రైతులను అడిగి తెలుసుకుని వాటిని సరిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు ప్రభుత్వ రికార్డుల ప్రకారం తన పాస్‌బుక్‌లో నమోదు చేసిన వివరాలను సరిచూసుకుని తప్పులు దొర్లినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టీం ఎంపిక



దుగ్గొండిలో క్రికెట్ క్రీడాకారులతో సీఐ బోనాల కిషన్, ఎస్సై భాస్కర్‌రెడ్డి

దుగ్గొండి : మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టీంను ఎంపిక చేశారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం క్రికెట్ క్రీడాకారులను గుర్తించి మంచి ప్రతిభ కలిగిన క్రిడకారులను ఎంపిక చేయడానికి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ బోనాల కిషన్, ఎస్సై భాస్కర్‌రెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో



రాయపర్తిలో రాస్తారోకో చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

రాయపర్తి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బల్లెం యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు చెల్లించాలని, ప్రభుత్వ పనులను కార్మికులకే అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల్లో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్, యాకయ్య, వెంకన్న, సాయిబాబా, అంజయ్య, వెంకన్న, సైదులు, సారయ్య పాల్గొన్నారు.

'సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తులు చేసుకోవాలి'

పర్వతగిరి : సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఏవో శశికాంత్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలానికి 10 ట్రాక్టర్లు మంజూరయ్యాయని, 9 జనరల్‌కు, 1 ఎస్సీలకు మంజూరైనట్లు తెలిపారు. జనరల్‌కు 50 శాతం, ఎస్సీలకు 95శాతం సబ్సిడీ ఇవ్వనున్నామన్నారు. 50 శాతం సబ్సిడీపై 5 నాట్లు వేసేయంత్రాలు మంజూరయ్యాయని, ఎస్సీలకు 95 శాతం సబ్సిడీపై ఒక మినీట్రాక్టర్ మంజూరైనట్లు తెలిపారు. 17 రోటోవేటర్లకు రూ.8.50 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. కల్టివేటర్లు, డెస్కలతో పాటు రూ.1250 సబ్సిడీతో 400 పరదాలు మంజూరైనట్లు తెలిపారు. సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తులు చేసుకునే రైతులకు రెండున్నర ఎకరాల నుంచి ఐదెకరాలలోపు భూమి ఉండాలన్నారు. పట్టాపాసుపుస్తకం జిరాక్సు, ఆధార్‌కార్డు, లేటెస్ట్ 1బీ, బ్యాంకు కన్సెంట్ లెటర్, కొటేషన్, పాస్‌ఫోటోతో మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ట్రాక్టర్ స్ప్రేర్‌పార్ట్‌కు దరఖాస్తులు చేసుకునే రైతులు ట్రాక్టర్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు అందించాలన్నారు. ఆయా పరికరాలకు సెప్టెంబరు 5వ తేదీ వరకు దరఖాస్తుల చివరితేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.

'టెక్స్‌టైల్ పార్కులో స్థానికులకే ఉద్యోగాలివ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఏకాంబ్రం

పర్వతగిరి : టెక్స్‌టైల్ పార్కులో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని బీజేపీ బీసీసెల్ జిల్లా ప్రధానకార్యదర్శి కుసుమ ఏకాంబ్రం అన్నారు. సోమవారం మండలంలోని చింతనెక్కొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కుతో లక్షమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలన్నారు. టెక్స్‌టైల్ పార్కుకు కేంద్రం రూ.1200 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, శ్రీధర్, పిచ్చిరెడ్డి, దేవేందర్, గురుబ్రహ్మాచారి, రాములు పాల్గొన్నారు.

ముగిసిన సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఏసీపీ

వర్ధన్నపేట : మండల కేంద్రంలోని శివాణి టెక్నో స్కూల్‌లో ప్రారంభమైన తెలంగాణ స్థాయి మూడవ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీ రవీందర్‌రావు, ఏసీపీ దుర్గయ్యయాదవ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సాంబశివరావు, కార్యదర్శి శోభన్ బాబు, కోశాధికారి అభిషేక్‌గౌడ్, జడ్పీటీసీ సారంగపాణి, రామప్ప పోలీస్ అకాడమి డైరెక్టర్ చంద్రమోహన్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఐనవోలు దేవస్థానం చైర్మన్ శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాలుర విభాగంలో ప్రథమస్థానంలో మహబూబ్‌నగర్, ద్వితీయ మెదక్, తృతీయ నిజామాబాద్, బాలికల జట్లలో ప్రథమ నిజామాబాద్, ద్వితీయ మెదక్, తృతీయస్థానాల్లో వరంగల్ జట్లలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్‌గౌడ్, సర్పంచ్ స్వరూపరాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ లక్ష్మీ, వడుప్సా ప్రతినిధులు, ఎంఈవో సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల ప్రారంభం

మండలకేంద్రంలోని శివాణి పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో వర్ధన్నపేట సర్కిల్ పరిధిలోని వర్ధన్నపేట, రాయపర్తి, జఫర్‌గడ్ మండలాల్లోని యువతకు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సైలు సందీప్‌కుమార్, ఉపేందర్, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.



పెండింగ్ కేసులను పరిష్కరించండి

● డీసీపీ వేణుగోపాల్

మడికొండ(వరంగల్ అర్బన్ జిల్లా): పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని డీసీసి వేణుగోపాల్ అన్నారు. కాజిపేట మండలం మడికొండ లోని ఆర్ఎన్ఆర్ గార్డెన్స్‌లో ఏసీపీ బెదరకోట జనార్దన్ అధ్యక్షతన కాజిపేట సబ్‌డివిజన్ పరిధిలోని మడికొండ, కాజిపేట, ధర్మసాగర్, వేలేర్, ముల్కనూర్, వంగర, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లతో సోమవారం "అండర్ ఇన్వెస్టిగేషన్ కేసెస్ మేలా" కార్యక్రమం నిర్వహించగా డీసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్లవారీగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించారు. ఏ కారణం చేత పెండింగ్‌లో ఉన్నాయన్న వివరాలు ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకునాన్నరు. త్వరితగతిన పెండింగ్ కేసులను దర్యాప్తు చేసి ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌స్లెక్టర్లు శ్రీధర్, రమేష్‌కుమార్, కిషన్, శ్రీలక్ష్మి, వివేక్, సూర్యకుమార్, సంతోష్, సూరి, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ పోస్టాఫీసుల ద్వారా గ్రామీణ తపాలా సేవలు

గిర్మాజిపేట (వరంగల్ అర్బన్) : ఈ నెల 16 నుంచి గ్రామీణ తపాలా సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె కారణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా గ్రామీణ తపాలా సేవలు అందిస్తున్నట్లు సోమవారం తపాలా వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ నర్సింహరాజు తెలిపారు. వరంగల్ డివిజనల్ పరిధిలోని గ్రామీణ తపాలా కేంద్రాల రిజిస్ట్రర్డ్, స్పీడ్, పార్సెల్, బట్వాడాలు తదితర సేవలకు గాను వినియోగదారులు గుర్తింపుకార్డులను చూపి ఈ సేవలను తమ చిరునామా పిన్‌కోడ్ కలిగి ఉన్న సబ్ పోస్టాఫీసుల ద్వారా పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే సేవింగ్, రికరింగ్ డిపాజిట్లు తదితర సేవలు పూర్తిగా ఆన్‌లైన్ చేసినందున ఖాతాదారులు తమ సమీపంలోని సబ్, హెడ్ పోస్టాఫీసులలో పొందాలని ఆయన కోరారు.

'గ్రామైఖ్య సంఘాలను బలోపేతం చేయాలి'

రేగొండ : ఐకేపీ గ్రామైఖ్య సంఘాలను బలోపేతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ చంద్రమౌళి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో ఏర్పాటు చేసిన ఐదు మండలాల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘాలతో డ్వాక్రా గ్రూపులకు ఇచ్చిన స్వయం ఉపాధి రుణాలు వందశాతం రికవరీ చేయాలని ఆదేశించారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వీవోఏలు గ్రామాలను దత్తత తీసుకుని లబ్ధిదారులకు మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఐపీఎం ఝాన్సీ, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

● పరకాల

జయ డీలక్స్ : జయ జానకి నాయక
కాకతీయ : లై
నటరాజ్ : నక్షత్రం

● నర్సంపేట

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి
జయశ్రీ : ఫిదా
అరవింద : జయ జానకీ నాయక

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాత పెన్షన్ విధానం సాధించి తీరుదాం

● సామూహిక సెలవులో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి ● ముఖ్యమంత్రి చేతుల్లో సీపీఎస్ ఉద్యోగుల భవితవ్యం ● టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ




సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ, సామూహిక సెలవు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

కలెక్టరేట్(వరంగల్ అర్బన్) : ప్రభుత్వ ఉద్యోగుల పట్ల పెనుభూతమై భయపెడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను తరిమికొట్టడానికి ప్రతీఒక్కరు కలిసి రావాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్‌ఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ అన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. హన్మకొండలోని జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం సెప్టెంబర్ 1 సామూహిక సెలవు కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని సమష్టిగా సాధించి తీరుదామన్నారు. అయితే సీపీఎస్ నుంచి తప్పుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాస్తే సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాసే ఒక్క లేఖ సీపీఎస్ ఉద్యోగుల బతుకుల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. కేసీఆర్ చేతుల మీదుగానే మనం పాతపెన్షన్ విధానంలోకి మారాలని అన్నారు.మనం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమని ఆయన తేల్చి చెప్పారు.

ఈ సమస్య సెప్టెంబర్ 1, 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారిదే అనుకుని ఇతర ఉద్యోగులు భావించకూడదని సితప్రజ్ఞ అన్నారు. ఇది అందరి సమస్యగా భావించి మద్దతు ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 1, 2018 రోజు మళ్ళీ ఖిలాఫత్ దివాస్ జరుపుకునే పరిస్థితి రాకూడదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనకోసం మనం ఒక్కరోజు సెలవు పెట్టాలని, ఇందుకోసం 40 ఉద్యోగ సంఘాలు సీపీఎస్ ఉద్యోగులకు మద్దతు ఇవ్వనున్నాయని తెలిపారు. సీపీఎస్‌లో వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందితే వారికి ఇంత వరకు పెన్షన్ లేదన్నారు. 200 మందికి పైగా మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ అమలుచేస్తున్న సమయంలోనే అప్పటి ఉద్యోగులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తే ఈ పరిస్థితి రాకపోయేదని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఏర్పడిందే టీఎస్‌సీపీఎస్‌ఈఏ అని అన్నారు. సీపీఎస్ ఉద్యమానికి నాయకులు లేరని, పాత పెన్షన్ విధానమే మన లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అయినా ప్రభుత్వాలు స్పందించకుంటే హైదరాబాద్‌లో సీపీఎస్ ఉద్యోగులు తమ కుటుంబాలతో సహా తరలివచ్చి జన జాతర జరుపుకుందామని అన్నారు. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు ఉద్యమం ఆపేది లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి విరమణ తర్వాత సామాజిక భద్రత ముఖ్యమన్నారు. అది సీపీఎస్‌లో లేదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఓరుగల్లు నుంచి ప్రారంభించబడిందని, ఇక్కడ మొదలయ్యే ప్రతీ ఉద్యమం తప్పకుండా విజయం సాధించి తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్, ఇతర నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకు సహకరించిన పార్టీలనే ఆదరిద్దామని తెలిపారు. లేనిపక్షంలో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీలనే సమర్థిద్దామని, ఇలాగైతేనే మన డిమాండ్ నెరవేరుతుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పంటపొలంలో లభించిన చేపతో రైతు

తమ్మడపల్లిలో అరుదైన చేప లభ్యం

1.3మీటర్ల పొడవు..7.5కిలోల బరువు

జనగామ, ఆంధ్రజ్యోతి:జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఓ రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం 1.3మీటర్ల పొడవున్న అరుదైన చేప లభించింది. గ్రామానికి చెందిన దొమ్మాట రవీందర్ వ్యవసాయ క్షేత్రానికి దేవాదుల కాలువ ద్వారా నీటి ప్రవాహంలో ఈ చేప కొట్టుకువచ్చింది. ఇది సుమారు 7.5కిలోల బరువు ఉండగా గ్రామస్థులు ఆశ్చర్యంగా తిలకించారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్ : పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వి.సోమశేఖర్, టి.లింగారెడ్డి కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే నినాదంతో హన్మకొండలోని వరంగల్ అర్బన్ జిల్లా డీఈవో కార్యాలయం ఎదుట సోమవారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలనే గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పులు, రాజ్యాంగ మౌలిక ధర్మాన్ని విస్మరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షన్ జమలను స్టాక్ మార్కెట్ పరం చేసి వారి కుటుంబాలకు సామాజిక భద్రత లేకుండా చేశాయని విమర్శించారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికి నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సీపీఎస్ అంతం కోసం అన్నిఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంఘటితంగా పోరాటాలు చేయాలని వారు కోరారు. సంఘాలకు అతీతంగా సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని వి.సోమశేఖర్,టి.లింగారెడ్డి కోరారు. సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వ వెంటనే రద్దు చేయాలని, లేదంటే అక్టోబర్‌లో సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు భోగేశ్వర్, వెంకట్‌రెడ్డి, సోమేశ్వర్, సంజీవరెడ్డి, రవీందర్‌రాజు, అశోక్, ఉప్పలయ్య, రఘువీర్, శ్రీనివాస్, లింగారావు, మనోజ్, ఆదిరెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, బ్రహ్మాచారి, కృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్



మాట్లాడుతున్న విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

మహబూబాబాద్ టౌన్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్) పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.జాన్సన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం టీఆర్‌వీకేఎస్ సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు పంజాల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత విద్యుత్ శాఖలో వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి, ఆర్టీసీ తరహాలో ఎన్నికలు నిర్వహిస్తోందన్నారు. వచ్చే నెల 9న ఎన్నికలు ఉన్నందున సంఘాల నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఆర్‌వీకేఎస్‌కు బల్బు గుర్తును కేటాయించారని పేర్కొన్నారు. టీఆర్‌వీకేఎస్ గెలుపుతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌వీకేఎస్‌ను గెలిపించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రవీందర్‌రావును టీఆర్‌వీకేఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. సమావేశంలో రబ్బానీ, ఉదయ్‌భాస్కర్, నీలం శ్రీనివాస్, ప్రతాప్, డి.రవికుమార్, జంపిరావ్, వెంకన్న, సిహెచ్.వీరభద్రం, ఎమ్డీ.యాకూబ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భళా చిన్నారి..!

గిన్నిస్‌బుక్ రికార్డు కోసం

నిమిషంలో 81 దేశాలను గుర్తించిన చిరుతేజ్‌సింగ్ రాథోడ్


అభినందించిన జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి



స్క్రీన్‌పై ప్రపంచ దేశాలను గుర్తిస్తున్న చిన్నారి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ చిన్నారి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించడం కోసం ఒక్క నిమిషంలో స్క్రీన్‌పై 81 దేశాలను గుర్తించింది. వివరాలిలా వున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్‌లో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఎంపిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న భూక్య చిరుతేజ్‌సింగ్ రాథోడ్ తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ దేశాల అవుట్‌లైన్ మ్యాప్ ఆధారంగా నిమిషంలోనే 81 దేశాలను గుర్తించి అందరిని అబ్బురపరిచింది. చిన్నారి ప్రదర్శన వీడియోను ఢిల్లీలోని గిన్నిస్‌రికార్డు సంస్థ అధికారులు పరిశీలించి ఫలితాన్ని వెల్లడిస్తారని హాజరైన ప్రతినిధులు స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జేసీ కె.దామోదర్‌రెడ్డి చిన్నారిని అభినందించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అతిచిన్న వయస్సులోనే గిన్నిస్ రికార్డులో తన పేరును నమోదు చేసుకోవడం కోసం అత్యంత మేధా సంపత్తిని పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ భూక్య ఉమమురళీనాయక్, ఎంఈవో పూల్‌చంద్, హోంనారాయణలోయ, శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం తీగల జయలక్ష్మి, ప్రిన్సిపాల్ దాసరి మధు, ఏవో సుధాకర్, డీన్ లక్ష్మీనారాయణ, విద్యార్థిని తల్లిదండ్రులు కిరణ్‌సింగ్, వసంత పాల్గొన్నారు.

మాజీ మంత్రి సమ్మయ్య మృతి



పరకాల (వరంగల్ రూరల్ జిల్లా) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చుసమ్మయ్య(78) అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లో మరణించారు. వరంగల్ రూరల్ జిల్లా పరకాల పట్టణంలోని దళిత వాడకు చెందిన బొచ్చు నర్సయ్య - కమలమ్మ దంపతులకు 1948లో సమ్మయ్య జన్మించారు. 10వ తరగతి వరకు పరకాలలోనే విద్యను అభ్యసించి హన్మకొండ, హైదరాబాద్‌లో ఎల్ఎల్‌బీ వరకు చదువుకున్నారు. ఈ క్రమంలో సమ్మయ్య ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 1977లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1978లో జరిగిన శాసనసభఎన్నికల్లో పరకాల నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ క్రమంలో రెండు పర్యాయాలు మంత్రిగా పరకాల షెడ్యూల్డ్ కులాల రిజర్వుడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సందర్భంలోనేఅప్పటి ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, భవనం వెంకట్రామ్ క్యాబినెట్‌లో పట్టుపరిశ్రమ శాఖ, మత్స్యశాఖ మంత్రిగా పనిచేశారు. 1985 ఉప ఎన్నికలో ఓటమి పాలయ్యారు. అలాగే సమ్మయ్య చాలాకాలం తర్వాత ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడిగా కొనసాగారు. తదనంతరం సమ్మయ్య టీఆర్ఎస్‌లో చేరి ఇమడలేక.. మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి కొనసాగుతున్నాడు.

హన్మకొండలోని తన ఇంట్లో 15 రోజుల క్రితం సమ్మయ్య జారిపడగా తలకు బలమైన దెబ్బ తగిలింది.దీంతో కోమాలోకి వెళ్లిన సమ్మయ్యకు హన్మకొండలో ప్రాథమిక చికిత్స జరిపించి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమ్మయ్య సోమవారం ఉదయం మరణించారు. సమ్మయ్య మృతితో పరకాల ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమ్మయ్యకు భార్య ప్రమీలతో పాటు కుమారుడు సృజయ్‌కిరణ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమ్మయ్య మృతి వార్త తెలుసుకున్న వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే అధికారికంగా ఉత్తర్వులు అందిన వెంటనే తగిన ఏర్పాటు చేస్తామని పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపారు.

నేడు పరకాలలో అంత్యక్రియలు

స్వగృహమైన పరకాలలో మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నారు. కుమారుడు సృజయ్‌కిరణ్ సంగారెడ్డి జిల్లాలోని నారాయణకేడ్‌లో సివిల్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్నాడు. తండ్రి మృతిపై పూర్తి సమాచారం అందకపోయేసరికి రావడం ఆలస్యం కావడంతో దహన సంస్కారాలను వాయిదా వేశారు.

పలువురి సంతాపం..

ఇదిలా ఉండగా సమ్మయ్య మరణం పట్ల మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొచ్చు కృష్ణారావు, గోల్కొండ సదానందం తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

భూపాలపల్లి డీఈవోగా వాసంతి



భూపాలపల్లి టౌన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారిగా వాసంతి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి రంజీవ్ ఆచార్య సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. వాసంతి తొలుత జిల్లాల విభజనలో భాగంగా కొత్తగా ఏర్పడ్డ మహబూబాబాద్ డీఈవోగా పని చేశారు. అనంతరం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఈనెల 20న తిరిగి రిపోర్ట్ చేశారు. ఈ క్రమంలో ఆమెను భూపాలపల్లి డీఈవోగా నియమించినట్లు సమాచారం. భూపాలపల్లి జిల్లాలో మొదట సహదేవుడు రెగ్యులర్ డీఈవోగా చేరి పలు ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లిన విషయం విదితమే. అనంతరం వరంగల్ రూరల్ డీఈవో నారాయణరెడ్డికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. నారాయణరెడ్డికి పనిభారం పెరిగిన నేపథ్యంలో ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్‌కు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించారు. తాజాగా రెగ్యులర్ డీఈవోగా వాసంతిని నియమించారు.

జిల్లా కోర్టులో ఉద్యోగాలకు రాత పరీక్ష

వరంగల్ లీగల్ : జిల్లా కోర్టులో వివిధ ఉద్యోగాలకు రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి ఇ.తిరుమలదేవి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన జారీ చేశారు. ఈ నెల 27న జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్ష ఉంటుందని, పరీక్షా కేంద్రాన్ని వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 9 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు 2,513 మంది పరీక్షకు హాజరవుతున్నారని న్యాయమూర్తి తెలిపారు. అదే విధంగా సెప్టెంబర్ 3న జరిగే ఎగ్జామినర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లకు, సెప్టెంబర్ 10న జరిగే టైపిస్ట్, కాపీయిస్ట్‌కు జిల్లా కోర్టు ఆవరణలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జడ్జి తెలిపారు. రెండు ఎగ్జామినర్ల పోస్టులకు 111 మంది అభ్యర్థులు, రెండు ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులకు 49 మంది, మూడు టైపిస్ట్ పోస్టులకు 86 మంది, ఆరు కాపీయిస్ట్ పోస్టులకు 107 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కాగా 2013లో జారీ అయిన ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్‌ను అనుసరించి ఈ నియామకాలు చేపట్టినట్లు జిల్లా జడ్జి ఇ.తిరుమలదేవి తెలిపారు.

శ్రీలంక టీ20 క్రికెట్‌కు చింతపల్లి రాకేష్



కురవి(మహబూబాబాద్ జిల్లా) : కురవి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల రాకేష్ శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు ఎంపికయ్యాడు. రాకేష్ సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీలంకకు వెళ్లాడు. శ్రీలంకలోని కొలంబో వెల్లెస్లా క్లబ్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జరగనుంది. ఇండియా, పాకిస్తాన్, శ్రీలంక జట్లు టోర్నీలో తలపడనున్నాయి. హైదరాబాద్‌లో ఇంటర్ పూర్తి చేసిన రాకేష్ క్రికెట్‌లో తన ప్రతిభతో జూనియర్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు. హైదరాబాద్‌లోని జింఖాన క్రికెట్ స్టేడియంలో పూర్తి స్థాయి శిక్షణ తీసుకుంటున్నారు. రాకేష్ అంతర్జాతీయ టోర్నీకి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు రంగన్న-తారతో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాలి

వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రామాచారి

వెంకటాపురం(రామప్ప) : ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రామాచారి అన్నారు. జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ప్రాకారం కూలిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన శిల్పసంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. 800 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయంతో పాటు ఉప ఆలయాలను పరిరక్షించాలని కోరారు. ఈ దిశగా పురావస్తుశాఖ అధికారులు పట్టించుకోవాలన్నారు. అధికారుల తీరుతో ఇప్పటికే ఎన్నో ఆలయాలు శిథిలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పునరుద్ధరణ పేరుతో ఆలయాలను విప్పి కుప్పపెట్టారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి ఆలయాల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని రామాచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి బండి చక్రపాణి, నాయకులు కన్నం వెంకటేశ్వర్లు, భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షుడు పునీత్‌రావు, మొగిలి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

నర్సంపేట పట్టణంలో ఘటన

దారుణానికి ఒడిగట్టిన భర్త సంపత్





మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ దేవేందర్‌రెడ్డి, తల్లి మృతితో రోదిస్తున్న కూతురు

నర్సంపేట టౌన్ (వరంగల్ రూరల్ జిల్లా): జీవితాంతం తోడుగా ఉండాల్సిన భర్త ఆమె పాలిట కాలయముడయ్యాడు. ఎదురించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న భార్య తలపై రోకలిబండతో కొట్టి చంపిన సంఘటన నర్సంపేట పట్టణంలో సోమవారం జరిగింది. మృతురాలి తండ్రి వివరాల ప్రకారం... ఖానాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన గోక నర్సయ్య-సారమ్మ దంపతుల కూతురు మమత(36)కు చెన్నారావుపేట మండలం గురిజాలలోని పర్స సంపత్‌తో 18ఏళ్ల క్రితం వివాహమైంది. సంపత్ నర్సంపేట నగర పంచాయతీ ఎదురుగా వాచ్ సెంటర్‌ను నిర్వహిస్తుండగా హనుమాన్ టెంపుల్ వెనుక వీధిలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్నాడు. వీరికి సాయికృష్ణ(17), స్వాతి(13) పిల్లలు ఉన్నారు. ఆరు సంవత్సరాల క్రితం సంపత్ ఓ మహిళతో వివాహేతరసంబంధం ఏర్పర్చుకొని మద్యానికి బానిసయ్యాడు. రోజు ఇంటికి తాగి వచ్చి భార్యతో గొడవ పడడంతో పంచాయితీలు నిర్వహించినా మార్పు రాలేదు. విసిగిపోయిన మమత పోలీసులను ఆశ్రయించగా కోర్టులో కేసు నడుస్తుంది. నాటి నుంచి కుటుంబాన్ని వదిలి సంపత్ వేరే ఇంట్లో ఉంటూ అప్పుడప్పుడు ఇక్కడికి వస్తుండేవాడని మమత తండ్రి రోదిస్తూ తెలిపారు. సంపత్ తన కుమారుడు సాయికృష్ణను నెల రోజుల క్రితం హైదరాబాద్‌కు తీసుకెళ్లి అక్కడే ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం నర్సంపేటకు చేరుకున్న సంపత్ భార్య మమత వద్దకు వెళ్లాడు. గొడవ పడిన సంపత్ రోకలిబండతో మమత తలపై కొట్టి చంపి పరారయ్యాడు. స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన కూతురు స్వాతి తలుపులు తెరిచి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న తల్లిని చూసి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ సీఐ దేవేందర్‌రెడ్డి, ఎస్సై నాగ్‌నాథ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

వడలుతున్న పత్తి మొక్కలు

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి



రైతులకు సూచనలిస్తున్న డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఉమారెడ్డి

వరంగల్ అర్బన్ అగ్రికల్చర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, మొక్కజొన్న, వరి, అపరాల పంటలకు చాలా మేలు జరిగినప్పటికి అక్కడక్కడ పత్తి చేలలో మొక్కలు వడులుతున్నట్లు డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి తెలిపారు. ముఖ్యంగా బరువైన నేలల్లో పత్తి మొక్కలు వడలిపోతున్నట్లు చెప్పారు. పత్తి పంటను సోమవారం సందర్శించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. తేమశాతం ఎక్కువగా ఉండి గాలి ప్రసరణ లేక పోషకాల లభ్యత కొరవడడం లాంటి సమస్యల వల్ల తాత్కాలికంగా పత్తి మొక్కలు వడలుతున్నట్లు కనిపిస్తుందని వివరించారు. వర్షాలు తగ్గగానే నేల ఆరిన వెంటనే మామూలు స్థితికి చేరుకుంటాయని ఆయన తెలిపారు. దీనిని తెగులుగా భావించి రైతులు ఆందోళన చెంది అనేక రకాల మందులను పిచికారి చేస్తున్నారని, అది తేమ, నేలకు సంబంధించిన సమస్య అయినందున ఎండలు వచ్చే వరకు ఆగితే సరిపోతుందని తెలిపారు. మొక్క బలహీన పడకుండా ఉండేందుకు లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున 19..19..19.. మూడు గ్రాములు ఆగ్రోమిన్ వంక్స్, ఒక గ్రాము కార్బండిజం కలిపి మొక్కలపై పిచికారి చేయాలని ఉమారెడ్డి తెలిపారు. చేను మొత్తం కాకుండా అక్కడక్కడ పత్తి మొక్కలు వడిలినట్లయితే లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజంను కలిపి మొక్క మొదట్లో స్ప్రే చేస్తే సరిపోతుందని తెలిపారు. పత్తిలో పిండినల్లి ఆశించినట్లయితే ప్రొఫెనోపాస్ 15 లీటర్ల నీటికి సుమారు 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. తామర పురుగులు, తేనుబంక లాంటి రసం పీల్చే పురుగుల నిర్మూలనకు లీటరు నీటికి 2మి.లీ. ఫిఫ్రోనిన్ లేదా 1.5గ్రాముల ఎసిఫేట్ లాంటి మందులను, పచ్చదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 800 గ్రాముల ఫ్లోనికామిడ్‌ను పిచికారి చేయాలని తెలిపారు. గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా లేనందున అనవసరంగా మందులు పిచికారి చేయనక్కర లేదన్నారు. దానికి బదులు వేపనూనె 5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనికోఆర్డినేటర్ ఉమారెడ్డి తెలిపారు.

'అర్హులకే రుణాలు అందించాలి'

శాయంపేట: మండలంలో అర్హులైన వారికే కార్పోరేషన్ రుణాలను అందించాలని టీజేఏసీ డివిజన్ కోకన్వీనర్ కాళేశ్వరం నర్సయ్య సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. గ్రామసభల ద్వారా లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేస్తున్న క్రమంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని, రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి అనర్హులను ఎంపిక చేస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు.

కలెక్టరేట్‌ను ప్రకటించే వరకు పోరాటం

అఖిల పక్షం నాయకులు

పరకాల రూరల్: పరకాలలో కలెక్టరేట్‌ని ప్రకటించే వరకు అఖిలపక్షం తరుపున పోరాటాలు ఉధృతం చేస్తామని పరకాల అఖిలపక్ష నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు చాడ రవీందర్‌రెడ్డి, నలుబాలు కిష్టయ్య, పిట్ట వీరస్వామి తెలిపారు. సోమవారం మండలంలోని పోచారం గ్రామంలో బస్టాండ్ కూడలిలో అన్ని రాజకీయపార్టీ నాయకులు,గ్రామస్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుగూరి రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ పరకాలను జిల్లాకేంద్రంగా ప్రకటించే వరకు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.

కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు సురేష్, పోచారం మాజీసర్పంచ్, నీరటి అశోక్, జన్ను రవీందర్, కోలపాక సంపత్, కోరె రవీ, పెండ్లి సాయిరెడ్డి, కోలపాక చందు, కొయ్యడ రమేష్, నాగరాజు, ఓదేలు, తిరుపతి, సదానందం పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

'అమరవీరుల జిల్లాగా పరకాలను తీర్చిదిద్దాలి'

పరకాల: పోరాటాల గడ్డ అయిన పరకాలను అమరవీరుల జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గంలో సుతారి మేస్త్రీ, పేయింటర్స్ కార్మికుల ఆధ్వర్యంలో పరకాలను జిల్లా కేంద్రంగా చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి అమరుల జిల్లాగా పరకాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అతిపెద్ద తాలూకాగా కొనసాగిన పరకాల రాజీకీయ అలసత్వంతో కేవలం నగరపంచాయగా మిగిలిపోయిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అమరవీరుల జిల్లాగా పరకాలను ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు దేవునూరి నందం, పెండెల రాజు, అనిశెట్టి శంకర్, బుస్స మొగిళి, వెల్దండి రాజు, ఎలుకల మొగిళి, దేవునూరి మధు, కోటయ్య, వక్కలి కుమార్, కీర్తి నర్సింగం, అఖిలపక్ష నాయకులు ఏకు సారయ్య, పిట్ట వీరస్వామి, కొల్గూరి రాజేశ్వర్‌రావు, ఇనుగాల రమేష్‌లు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులకు ఆర్థిక చేయూత

గీసుగొండ: మండలంలోని వంచనగిరి మోడల్‌స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు అమృత్‌పాల్, వినిత్, వినయ్‌లు రాష్ట్రస్థాయి లో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. కాగా ఎంపికైనా విద్యార్థులను అభినందిస్తూ టీఆర్ఎస్ నాయకుడు గోదాసి చిన్న రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందచేశారు.కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, గోదాసి వీరేశం, నాయకులు పీఈటీ శరత్ పాల్గొన్నారు.

ముగిసిన శ్రావణమాసం ప్రత్యేక పూజలు

వరంగల్ రూరల్ కల్చరల్: నెల రోజుల పాటు పండుగ వాతావరణంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, వ్రతాలతో నిర్వహించుకున్న మాసోత్సవ పూజలు సోమవారంతో ముగిశాయి. శ్రావణమాసం ముగియడం బాద్రపద మాసం ప్రారంభం కావడంతో అమావస్య సందర్భంగా సోమవారం మాసం చివరి రోజు అమావాస్య తిథి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'చిన్నారులు టీకాలను తప్పనిసరిగా వేసుకోవాలి'

శాయంపేట: మీజిల్స్ రుబెల్లా వ్యాధి సోకకుండా తప్పనిసరిగా టీకాలు వేసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రాంమనోహర్‌రావు అన్నారు. మండలంలో పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో సోమవారం విద్యార్థులకు టీకాలను వేశారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి మురళీ, ఎంఈవో యాదవరెడ్డి, హెచ్‌ఎం సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: సోమవారం మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలో ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అలాగే ఒగ్లాపూర్, సీతారాంపురం, దుర్గంపేట పసరుగొండ తదితర గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఈవో కొంగర సారయ్య తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, గోవింద్ నరేష్, దామెర పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల: పట్టణంలోని విద్యార్థులకు రాయపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటరత్నం సోమవారం తట్టు, రుబెల్లా టీకాలను ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో భిక్షపతి, గోపీ, ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దాడిచేసి గాయపర్చిన

వ్యక్తులపై కేసు నమోదు

శాయంపేట: యువకుడిపై దాడి చేసి న ఇద్దరు వ్యక్తులపై సోమవారం కేసునమోదు చేశామని ఎస్సై రాజబాబు తెలిపారు. ఆయన కథనం ప్రకారం... మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన రాదారపు రామకృష్ణ గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. రోజువారీ లాగా గొర్రెలను తీసుకుని గుట్ట వద్దకు మేతకు తీసుకుని వెళ్లగా, అదే గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడైన మాసుకుల నర్సయ్య, రాజులు కలిసి వచ్చి అకారణంగా కర్రలతో, గొడ్డలితో దాడి చేసి గాయపర్చినట్లు తెలిపారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

ఎలుకుర్తి గ్రామాన్ని సందర్శించిన ట్రెయినీ కలెక్టర్

గీసుగొండ: మండలంలోని ఎలుకుర్తిహవేలి గ్రామాన్ని ట్రెయినీ కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్‌లను పరిశీలించారు. గ్రామపంచాయతీకి నిధులు, ఆదాయం ఏ రకంగా వస్తుంది ఎలా ఖర్చు చేస్తారని కార్యదర్శి కూచన ప్రకాష్‌ను అడిగి తెలుసుకన్నారు. కాగా ట్రెయినీ కలెక్టర్‌కి సర్పంచ్ సౌజన్య, కార్యదర్శి ప్రకాష్ పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు.



ట్రెయినీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న సర్పంచ్ సౌజన్య

'భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి'



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

సంగెం: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంగెం డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం వినతి పత్రాన్ని అందించిన అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కమ్యూనిటీ హాల్‌ను మండల కేంద్రంలో నిర్మిం చాలని ఇల్లులేని కార్మికులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజు, మహేందర్, బాబు, కనకయ్య, శంకర్, సమ్మయ్య, రామస్వామి, పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: భవన, ఇతర నిర్మాణ రంగంలో పనులు చేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బి.సంపత్ కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ బి.సరితకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ నిర్మాణ రంగం కార్మికులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరీష్,డి.రమేష్, రాంచందు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'శిథిలావస్థకు చేరిన పాఠశాలను పట్టించుకోరా'

శాయంపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిన పట్టించుకోరా అని తెలంగాణ ఇంటి పార్టీ మండల నాయకుడు దామెరకొండ కొంరయ్య సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వర్షానికి తడిస్తున్న పాలకులకు పట్టింపులేకుం డా పోయిందన్నారు. ఎంపీపీ పాఠశాలను మరమ్మతులు చేయడానికి ముందుకు వస్తే స్థానిక సర్పంచ్ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. స్పీకర్ మధుసూదనాచారి కూడా పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

6వ రోజుకి చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె

పరకాల: ఆల్‌ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్‌కేంద్ర పిలుపు మేరకు తపాలా ఉద్యోగుల సమ్మె సోమవారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని 8గంటలు పని కల్పించి సవిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల తిరుపతి, పాలకుర్తి తిరుపతి, కోడెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

ఇళ్లు కోల్పోయిన బాధితులను

ఆదుకోవాలి

ఎంపీటీసీ సుమలత

దామెర: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీటీసీ సుమలత కోరారు. సోమవారం మండలంలోని పులుకుర్తి గ్రామంలోని ముంద్రాతి రవికి చెందిన కూలిపోయిన ఇల్లుతో పాటు గ్రామంలో ఇటీవల కూలిపోయిన ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.



కాకతీయ యూనివర్సిటీకి కొత్త కళ



- 'న్యాక్'ను మెప్పించేందుకు కసరత్తు
- 'ఏ ప్లస్' గ్రేడ్ సాధనే లక్ష్యంగా సన్నద్ధత
- రూ.3 కోట్లతో వర్సిటీ భవనాలు, రోడ్ల మరమ్మతులు
- ప్రగతి నివేదికలతో అన్ని విభాగాలు సిద్ధం

❑ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్(న్యాక్) రాక కోసం కాకతీయ విశ్వవిద్యాలయం వేయికళ్లతో ఎదురుచూస్తోంది.. ఈనెల 28 నుంచి 30 వరకు న్యాక్ బృందం పర్యటన కొనసాగనున్న నేపథ్యంలో కేయూ క్యాంపస్, దాని అనుబంధ కళాశాలల్లోని బోధన, బోధనేతర విభాగాలన్నీ అప్రమత్తమయ్యాయి.. న్యాక్ ప్రతినిధులకు సమర్పించేందుకుగానూ ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవడంలో ఆయా విభాగాధిపతులు నిమగ్నమయ్యారు.. గతంలో రెండుసార్లు న్యాక్ కేయూను సందర్శించి వరుసగా బీ ప్లస్, ఏ గ్రేడ్‌లను ఇచ్చింది. ఈసారి ఏ ప్లస్ గ్రేడ్ వరించాలని ఆశిస్తున్నారు.

ఆ మూడు రోజులు కీలకం..

న్యాక్ బృందం వరంగల్‌లో పర్యటించేది మూడు రోజులే(ఈనెల 28 నుంచి 30 వరకు). ఈ వ్యవధిలోనే కేయూ పరిధిలోని అన్ని కాలేజీలను, క్యాంపస్‌లోని అన్ని విభాగాలను, గ్రంథాలయాలను, క్రీడా విభాగాల్ని, ఇతర సెంటర్లను బృం దం ప్రతినిధులు తనిఖీ చేస్తారు. వాటి పనితీరును అధ్యయనం చేస్తారు. నిర్వహణ సంబంధిత సమాచారాన్ని సేకరిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేయూలోని అన్ని విభాగాలు తమ ప్రగతి, సాధించిన రికార్డులు, విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో సన్నద్ధం అవుతున్నారు. తమ కరికులం(సిలబస్) పరిశోధన, ప్రాజెక్టులు, నిర్వహించిన సదస్సులు అందుకున్న అవార్డులు, విద్యార్థులు సాధించిన విజయాలు, అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలపై న్యాక్‌కు వివరించేందుకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లను ఇప్పటికే సిద్ధం చేసుకోవడం విశేషం. వివిధ విభాగాల అధిపతులకు ఇప్పటికే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై మాక్ రిహార్సల్స్ కూడా నిర్వహించారు.


ముస్తాబైన కేయూ క్యాంపస్‌లోని ఒక విభాగం

ఇది మూడోసారి..

- కేయూను న్యాక్ సందర్శించడం ఇది మూడోసారి.
- 2003లో ప్రొఫెసర్ సి.కొకాటే వైస్‌చాన్సలర్‌గా ఉన్నప్పుడు తొలిసారి న్యాక్ కేయూను సందర్శించింది. అప్పుడు బీ ప్లస్ గ్రేడ్ లభించింది.
- 2009లో వీసీగా ప్రొఫెసర్ లింగమూర్తి హయాంలో రెండోసారి న్యాక్ సందర్శించి, ఏ గ్రేడ్ ఇచ్చింది.
- ఈదఫా మూడోసారి పర్యటనలో న్యాక్ కేయూను పరిశీలించి, ఏ గ్రేడ్‌ను కేటాయిస్తుందో వేచిచూడాలి.

ఉద్యోగులు, విద్యార్థుల చొరవ..

న్యాక్ రాకను పురస్కరించుకొని రూ.3కోట్ల వ్యయంతో కేయూ క్యాంపస్‌లో కొత్త రోడ్లు నిర్మించారు. ప్రస్తుతమున్న అంతర్గత రహదారుల మరమ్మతు చేపట్టారు. అన్ని విభాగాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేశారు. క్యాంపస్‌ను అద్దంలా తీర్చిదిద్దడానికి ఈనెల 19 నుంచి ఎన్‌ఎస్‌ఎస్ మెగా శిబిరం ప్రారంభమైంది. వారం పాటు సాగే ఈ శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులు క్యాంపస్ అంతటిని శుభ్రం చేస్తున్నారు. పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. మురికి గుంటలను పూడ్చుతున్నారు. మొక్కలను నాటుతున్నారు. పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చూస్తున్నారు. అధ్యాపకులు, ఉ ద్యోగులు, పూర్వ విద్యార్థులు, నగర ప్రముఖులు ఈ కార్యక్రమంలో తలోచేయివేస్తున్నారు. న్యాక్‌ను మెప్పించడానికి చెమటోడ్చుతున్నారు. అవసరమైతే అదనపు గంటలు పనిచేయాల్సిందిగా వివిధ సంఘాలు ఉద్యోగులకు పిలుపునిచ్చాయి. న్యాక్ పర్యటనకు వర్సిటీ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆగస్టు 20, 27 తేదీలను(ఆదివారాలనూ) యూనివర్సిటీ ప ని దినాలుగా ప్రకటించింది. న్యాక్ సందర్శన దృష్ట్యా ఉద్యోగులెవ్వరూ సెలవు తీసుకోరాదని కోరింది. వీసీ ఆర్. సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. పురుషోత్తం న్యాక్‌ను మెప్పించే పనిలో నిమగ్నమయ్యారు. క్యాంపస్‌లోని అన్ని విభాగాలను సందర్శిస్తూ అక్కడ జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. అవసరమైన సూచనలు, సలహాలను ఇస్తున్నారు.

విభాగాధిపతులతో వీసీ సమీక్ష..

న్యాక్ సందర్శనను పురస్కరించుకొని కేయూలో సోమవారం అన్ని విభాగాల అధిపతులు, విద్యావేత్తలు, ప్రముఖులతో వీసీ సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్‌ను వర్సిటీకి సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తచర్యలపై అందరి అభిప్రాయాలను సేకరించారు. ఈ సారి కేయూ ఏ ప్లస్ గ్రేడ్‌ను సాధించగలదన్న విశ్వాసం అందరిలోనూ ఉందన్నారు.

మంచి గ్రేడింగ్ దక్కితే మహర్దశే..

- వాస్తవానికి న్యాక్ బృందం పర్యటన కేయూకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైందే. ఎందుకంటే ఆ బృందం నివేదిక ప్రకారం లభించే గ్రేడ్‌తో వర్సిటీకి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.
- కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు యూజీసీ, హెచ్‌ఆర్‌డీ, సీఎస్ఐఆర్, డీఎస్‌టీ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆర్‌యూఎస్ఏ(రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా యోజన) వంటి పలు కార్యక్రమాలు, పథకాలు, విభాగాల నుంచి నిధులు వర్సిటీకి రావాలంటే న్యాక్ నుంచి మంచి గ్రేడ్ పొంది ఉండాలి.
- ఏ ప్లస్ తరహా అత్యుత్తమ గ్రేడ్ కేయూకు లభిస్తే ఈ నిధులన్నీ మంజూరవుతాయి. తద్వారా విద్యార్థుల బహుముఖ వికాసానికి బాటలుపడతాయి. బోధనాపరమైన మౌలిక వసతులు మరిన్ని అందుబాటులోకి వస్తాయి.
- మంచి ర్యాంక్ లభిస్తే విశ్వవిద్యాలయం స్థాయి పెరుగుతుంది. అడ్మిషన్ పొందేందుకు మరింతమంది విద్యార్థులు ముందుకొచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలాంటి విశ్వవిద్యాలయాల నుంచి పట్టాలతో బయటకొచ్చే విద్యార్థులకు ఉద్యోగాల మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. మంచి కంపెనీల్లో ప్లేస్‌మెంట్లు లభిస్తాయి.



తపాలా సేవలకు.. సమ్మె స్ట్రోక్

గ్రామీణ తపాలా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు నిరవధిక సమ్మె బాటపట్టారు. గత వారం రోజులుగా వారి సమ్మె కొనసాగుతోంది.. సిబ్బంది సమ్మెలో ఉండటంతో ఉత్తరాల బట్వాడాతో పాటు మెయిల్ కొరియర్స్, పింఛన్లు, ఉపాధిహామీ కూలీ డబ్బుల పంపిణీ తదితర సేవలన్నీ స్తంభించాయి. ఉన్నతాధికారులు తమను టార్గెట్ల పేరుతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ పోస్టల్ సిబ్బంది నిరసన బాట పట్టిన తెలిసిందే.

- వారంరోజులుగా నిలిచిన పోస్టల్ సర్వీసులు
- అరకొర వేతనంతోనే సరిపెట్టుకుంటున్న పోస్టల్ సిబ్బంది
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కరువు
- టార్గెట్ల పేరుతో ఉన్నతాధికారులు వేధిస్తున్నారనే ఆరోపణ
- సమస్యల పరిష్కారానికి నిరసనబాట

❑ భూపాలపల్లి రూరల్

తపాలా శాఖలో పనిచేస్తున్న బ్రాంచి పోస్టుమాస్టర్(బీపీఎం), మెయిల్ క్యారియర్, ప్యాకర్స్, పోస్ట్‌మెన్ నాలుగు విభాగాల్లో గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవకులు సేవలు అందిస్తున్నారు. వీరిలో బీపీఎం సబ్‌డివిజన్‌లో విధులు నిర్వహిస్తుండగా, డిస్పాచ్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి ఉత్తరాలు పంపిణీ చేస్తారు. మెయిల్ కొరియర్స్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలను సేకరించి కార్యాలయానికి చేరవేస్తారు. గ్రామీణ తపాలా సేవకులు కేవలం ఉత్తరాలను అందించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆసరా పింఛన్లు, జాతీయ ఉపాధి హామీ కూలీల డబ్బుల చెల్లింపులు అందిస్తున్నారు. అలాగే వీటితోపాటు సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఇంటింటికి తిరిగి ఖాతాలు తెరిపించడం, పుష్కరాల సమయంలో గోదావరి జలాలు విక్రయించడం, భద్రాచలం, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చే ప్రసాదాలు, క్యాలెండర్లు, డైరీలు విక్రయించడం తదితర సేవలు అందిస్తున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ..

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న గ్రామీణ తపాలా సేవకులకు కనీస వేతనాలు రూ.6వేల నుంచి రూ.10వేల వరకు మాత్రమే అందిస్తున్నారు. దీంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అలాగే వీరు రోజుకు 3గంటలు మాత్రమే పనిచేయాలని నిబంధనలు ఉన్న 8 నుంచి 10గంటల వరకు పనిచేస్తున్నారు. ఇలా పనిచేసిన తమ సేవలను గుర్తించకుండా అధికారులు తమను టార్గెట్ల పేరుతో వేధింపులకు గురిచేయడం వంటివి జరుగుతున్నాయి. ఈ విధంగా చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతూ సమ్మె బాట పట్టడం జరిగింది.

జీతంలో సగం రవాణాచార్జీలకే..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్న కనీసం తమకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ సేవలందిస్తున్న తపాలా సేవకులకు వచ్చే జీతంలో సగం బస్సు, ఆటో చార్జీలకే వెచ్చించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అలాగే అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకునేందుకు కూడా ఈఎస్ఐ సౌకర్యం లేదు. అదేవిధంగా కనీసం రిటైర్‌మెంట్ తరువాత పింఛన్ కూడా చెల్లింపులు లేవు.

ప్రధాన డిమాండ్లు ఇవీ..

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పేకమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి.
- 8గంటలు పనితో సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలి
- కాట్ ఢిల్లీ, చెన్నై బెంచ్ తీర్పులకనుగుణంగా జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధింపులకు పాల్పడటం మానుకోవాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఈఎస్ఐ, పీఎస్ సౌకర్యాలు అందచేయాలి.
- పోస్టుమెన్ ఖాళీలు, జీడీఎస్‌లతో సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలి.
- పోస్టల్ అసిస్టెంట్ పరీక్షలు రాయడానికి జీడీఎస్‌లకు వయో పరిమితి 40ఏళ్లకు పెంచాలి.


సమ్మెతో బోసిపోయిన గణపురం సబ్ పోస్టాఫీసు

ఎస్‌పీఎంతో సమానంగా వేతనాలివ్వాలి



గ్రామీణ తపాలా శాఖలో పనిచేస్తున్న బీపీఎంలకు ఎస్‌పీఎంలతో సమానంగా వేతనాలు చెల్లించాలి. ఎస్‌పీఎం చేస్తున్న సేవలన్నీ చేయడం జరుగుతుంది. వేతనాలు చెల్లించడంలో మాత్రం భారీగా వ్యత్యాసం ఉంటుంది. అలాగే ఉద్యోగభద్రత కూడా లేదు. నిబంధనల ప్రకారం 3గంటలు చేయాల్సిన పనిని 10 నుంచి 12గంటలకు చేస్తున్నాం.

- ఒల్లాల కృష్ణ, బీపీఎం కొండాపూర్

సమాన పనికి సమాన వేతనమివ్వాలి



కేంద్ర ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఒకేరకమైన పనికి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. రాజ్యంగ మౌలిక స్ఫూర్తిని తుంగలో తొక్కి తమ పట్ల సమయం లేకుండా ఎక్కువ పనిచేయిస్తూ తక్కువ వేతనాలు చెల్లించడం దారుణం. అలాగే వర్క్‌లోడ్‌ను ను తీసుకుని తీసుకుని వేతనాలు చెల్లించేలా చూడాలి. అధికారుల వేధింపులు, వెట్టిచాకిరి నానాటికీ పెరిగిపోతుంది. డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట తప్పలేదు.

- ఆవుల మహేందర్, పోస్టల్ ప్యాకర్ యూనియన్ నాయకుడు

రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అద్దెల మోత


పోచమ్మమైదాన్‌లో నిరుపయోగంగా ఉన్న రూరల్ జిల్లా నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనం

"రాజుల సొమ్ము రాళ్ల పాలు" అన్న చందంగా తయారైంది అద్దె భవనాల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిస్థితి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉండగా, వాటిలో 10 అద్దె భవనాల్లోనే కొనసాగుతుండటం గమనార్హం. ప్రతినెలా ఈ కార్యాలయాల అద్దె రూపంలో లక్షలాది రూపాయలను సర్కారు ఖజానా నుంచి చెల్లించాల్సి వస్తోంది. లక్షలు, కోట్ల రూపాయల వ్యవహారాలకు వేదికగా నిలుస్తూ ప్రభుత్వ ఖజానాకు ఎంతో ఆదాయాన్ని సమకూర్చుతున్న రిజిస్ట్రేషన్ శాఖకే అద్దెల చెల్లింపులతో గండిపడుతుండటం గమనార్హం. ఆయా కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తామంటూ ప్రభుత్వం ఇస్తున్న హామీలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల వారీగా నెలవారీ అద్దెలు(రూ.లలో)

భీమదేవరపల్లి	4,752
స్టేషన్‌ఘన్‌పూర్	3,754
జనగామ	1,625
కొడకండ్ల	2,432
ములుగు	6,210
నర్సంపేట	9,206
పరకాల	3,500
వరంగల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్	64,268
వర్ధన్నపేట	2,343
వరంగల్ రూరల్	16,048

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 కార్యాలయాల్లో 10 అద్దె భవనాల్లోనే..
- ప్రతినెలా లక్షలాది రూపాయల అద్దెలు చెల్లింపు
- ప్రభుత్వ ఖజానాకు గండి
- సొంత భవనాల నిర్మాణంపై చిత్తశుద్ధి కరువు

❑ హన్మకొండ టౌన్

ప్రభుత్వాలు మారాయి.. ఏకంగా కొత్త రాష్ట్రమే సిద్ధించింది. అయినా రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్యాలయాలకు సొంత భవనాల మోక్షం దక్కలేదు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంపై ఉన్న ఆసక్తి.. వసతుల కల్పనపై లేదని స్పష్టమవుతోంది. ఫలితంగా అరకొర వసతుల నడుమ అద్దె భవనాల్లో రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది కార్యకలాపాలు కొనసాగించాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 161 రిజిస్ట్రేషన్ కార్యాలయాలుండగా, వాటిలో 50 ఆఫీసులకే శాశ్వత భవనాలు లేవని తెలుస్తోంది. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ కేంద్ర రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు మరో 11 సబ్ రిజిస్ట్రేషన్(భీమదేవరపల్లి, స్టేషన్‌ఘనపూర్, జనగాం, కొడకండ్ల, మహబూబాబాద్, ములుగు, నర్సంపేట, పర్కాల్, వరంగల్ రూరల్, వర్ధన్నపేట, ఖిలా వరంగల్) కార్యాలయాలున్నాయి. వీటిలో కేవలం మహబూబాబాద్, ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శాశ్వత భవనాల్లో కొనసాగుతున్నాయి. వరంగల్ రూరల్ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం పూర్తయినప్పటికీ పలు కారణాలు చూపిస్తూ అందులోని ఆఫీసును మార్చలేదు.

అలా మొదలై.. ఇలా ఆగిపోయి..

తెలంగాణ ప్రభుత్వం రెండేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ప్రకటించింది. దీనిపై ఆయా జిల్లాల నుంచి ప్రతిపాదనలు స్వీకరించింది. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా పరిధిలోని శాశ్వత భవనాలు లేని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రూ.1.98 కోట్లు, మిగతా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రూ.63 లక్షల చొప్పున కేటాయించింది. వరంగల్ రూరల్, ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణాలు ముందుగా ప్రారంభించి పూర్తి చేశారు. మిగతా కార్యాలయాలకు స్థలాల సేకరణ చేస్తున్న క్రమంలో ప్రభుత్వం భవన నిర్మాణాల డిజైన్‌లు మార్చాలనే కారణాన్ని చూపుతూ నిధుల కేటాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవన నిర్మాణాలకు బ్రేక్‌పడింది.

కుంటిసాకులతో 'రూరల్' కార్యాలయ మార్పునకు బ్రేక్

వరంగల్ రూరల్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం వరంగల్ కొత్తవాడలో కొనసాగుతోంది. ఈ కార్యాలయానికి నూతన భవనాన్ని పోచమ్మమైదాన్‌లో రూ.63లక్షలు వెచ్చించి నిర్మించారు. నిర్మాణం పూర్తయి ఆరు నెలలు దాటినప్పటికీ కార్యాలయాన్ని మార్చకపోవడం గమనార్హం. దీని పరిధిలో జిల్లాల విభజనకుముందు హసన్‌పర్తి, హన్మకొండ, ఆత్మకూరు, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన భూ క్రయవిక్రయాలు జరిగేవి. జిల్లాల విభజన అనంతరం గీసుగొండ, సంగెం మండలాలు మాత్రమే దీని పరిధిలో మిగిలాయి. దీంతో రోజుకు రెండు,మూడు రిజిస్ట్రేషన్‌లు కూడా కావడం లేదని సమాచారం. ఇదే విషయాన్ని కారణంగా చూపుతూ అధికారులు కొత్త భవనంలోకి కార్యాలయాన్ని మార్చడం లేదని తెలిసింది. శాశ్వత భవనం ఉన్నప్పటికీ కుంటిసాకులతో కార్యాలయాన్ని మార్చకపోవడం విమర్శలకు తావిస్తోంది.


అద్దె భవనంలో కొనసాగుతున్న రిజిస్ట్రార్ కార్యాలయం

తగ్గిపోయిన కేయూ పరిధి

- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకే పరిమితం
- గణనీయంగా పడిపోనున్న ఆదాయం

❑ కేయూక్యాంపస్ (కాళోజీ జంక్షన్)

కాకతీయ యూనివర్సిటీ పరిధిని ప్రభుత్వం కుదించింది. యూనివర్సిటీ కార్యకలాపాలు ఇక నుంచి ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకే పరిమితం కానున్నాయి. ఇప్పటివరకు కేయూ పరిధిలో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలు వుండేవి. తాజాగా ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోకి పంపించారు. దీంతో కేయూ పరిధి రెండు ఉమ్మడి జిల్లాలకు తగ్గిపోయింది. 1976 అగస్టు 19న ఆవిర్భవించిన కేయూ దినదిన ప్రవర్ధమానం చెందుతూ వచ్చింది. 1985లో కరీంనగర్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఉన్నత విద్యను అందించే స్థాయికి చేరింది. 25 విభాగాలతో 45 కోర్సులు అందిస్తున్నది. కేయూలో ప్రస్తుతం 4500 మంది విద్యార్థులు చదువుతున్నారు. 164 మంది పర్మినెంట్ అధ్యాపకులు, 204 మంది ఒప్పంద అధ్యాపకులు, 175 మంది తాత్కాలిక మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. 2008లో కరీంనగర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఏర్పాటు కావడంతో 2010లో కరీంనగర్ జిల్లాలో కేయూకు అనుబంధంగా ఉన్న డిగ్రీ, పీజీ, బీఈడీ, ఎంబీఏ కళాశాలలతో పాటు న్యాయ కళాశాలను ఆ వర్సిటీకే మార్పిడి చేశారు. కేయూ పరిధిలోని అనేక కళాశాలలు శాతవాహన పరిధిలోకి మారడంతో పరిధి తగ్గడంతో పాటు ఫీజుల రూపంలో వచ్చే ఆదాయం పడిపోయింది. ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కళాశాలలు కూడా శాతవాహనకు మారడంతో మళ్లీ ఆదాయానికి గండి పడే పరిస్థితి ఏర్పడింది.



India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

	Author	Book
A.	Y.V.Reddy	(i) A Life in Science
B.	C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C.	Arundhati Roy	(iii) Matoshree
D.	Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

